రాగం: కేదారం

తాళం: ఆది

ఇటు గరుడని నీ వెక్కినను
పటపట దిక్కులు బగ్గన బగిలె

1. ఎగసినగరుడని యేపున "ధా"యని
జిగిదొలక చబుకుచేసినను
నిగమాంతంబులు నిగమసంఘములు
గగనము జగములు గడగడ వడకె

2. బిరుసుగ గరుడని పేరెము దోలుచు
తెరసి నీవు గోపించినను
సరుస నఖిలములు జర్జరితములై
తిరువున నలుగడ దిరదిర దిరిగె

౩. పల్లించిననీపసిడిగరుడనిని
కెల్లున నీ వెక్కినయపుడు
ఝల్లనె రాక్షససమితి నీమహిమ
వెల్లి మునుగుదురు వేంకటరమణా